పటాకులు కాల్చి.. మిఠాయిలు పంచి

కంగ్టి, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ మంజూరు రావడంతో మంగళవారం మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. శివాజీ చౌక్ వద్ద టపాసులు కాల్చి ఎమ్మెల్సీ కవితకు మద్దతుగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లిక్కర్‌స్కాం అని కుట్రకోణంతో పెట్టిన కేసులో దాదాపు 166 రోజులపాటు తీహార్ జైల్‌లో గడిపారని, సుప్రీంకోర్టు కవితకు బెయిల్ మంజూరు చేయడం ఆయా పార్టీలకు చెంపపెట్టులాంటివని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ వెంకట్‌రెడ్డి, నాయకులు కృష్ణముదిరాజ్, పండరీనాథ్‌రావు, సత్యనారాయణ, సాయిలు, దత్తురావ్‌పాటిల్ పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని హర్షిస్తూ నారాయణఖేడ్‌లో బీఆర్ఎస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు. రాజీవ్‌చౌక్ వద్ద పటాకులు కాల్చి, మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నగేశ్, నాయకులు నజీబ్, ముజామిల్, నవాబ్ మాట్లాడుతూ బీఆర్ఎస్‌ను బలహీనపర్చాలనే ఎమ్మెల్సీ కవితపై నిరాధార అభియోగాలతో కేసులో ఇరికించారని, చివరికి న్యాయమే గెలిచిందన్నారు. నాయకులు అంబాదాస్, గోపాల్, లయక్, జగదీశ్వర్‌చారి, అంజాగౌడ్, నర్సింహులు, మల్‌గొండ, సంగారెడ్డి, మశ్చందర్, రాజు, దత్తు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

జాగృతి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

కోహీర్, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడంతో మంగళవారం జహీరాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు, జాగృతి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి రాజకీయ కుట్ర చేశాయని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు బండిమోహన్, భారత జాగృతి అధ్యక్షురాలు అనసూయమ్మ, యాకూబ్, మంజుల, అబ్దుల్లా, రంగమ్మ, రవికిరణ్, రాకేశ్, తులసీదాస్‌గుప్తా, శివప్ప, పద్మజ, సత్యంముదిరాజ్, వెంకటేశంగుప్తా, నరేశ్‌రెడ్డి, గణేశ్, మధు, చంద్రయ్య, జాకీర్, శ్రీకాంత్, శివకాంత్ పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే..

రాయికోడ్, ఆగస్టు 27: ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రావడం సంతోషకరం అని తెలంగాణ మలి దశ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు కాశీ బస్వరాజుపాటిల్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రాయిపల్లి(సి)లో మాట్లాడుతూ.. త్వరలో జరిగే న్యాయ విచారణలో తప్పకుండా కవి తమ్మ నిర్దోషిగా తేలుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక పాలు పార్టీలు రాజకీయ కక్ష్య కట్టాయన్నారు.

ఎమ్మెల్సీ కవితకు బెయిల్.. సంబురాల్లో బీఆర్ఎస్ శ్రేణులు

కంగ్టి: తడ్కల్‌లో సంబరాలు జరుపుకొంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు

నారాయణఖేడ్: సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు

కోహీర్: జహీరాబాద్‌లో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ నేతలు



వట్‌పల్లి: స్వీట్లు తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

కవితకు బెయిల్ హర్షణీయం

వట్‌పల్లి, ఆగస్టు 27: జాగృతి అధ్యక్షురాలు కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేయడం హర్షణీయం. చేయని నేరానికి ఈడీ, సీబీఐలు కవితను ఆక్రమ కేసుల్లో ఇరికించి ఐదు నేలల పాటు బెయిల్ రాకుండా అడ్డుకున్నారు. రాజకీయ ప్రత్యర్థులను తమ దారికి తెచ్చుకోవడానికి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈడీ, సీబీఐని పావులుగా వాడుకుంటున్నది. సుప్రీంకోర్టు ఈ తప్పుడు కేసును కొట్టివేయలన్నారు. బండి సంజయ్ వ్యవహారం దొంగే దొంగ దొంగ అని అరిచినట్టుంది. కవితపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి. బండి సంజయ్ వాఖ్యపై సుప్రీంకోర్టు విచారణకు ఆదేశించాలి.

- చంటి క్రాంతి కిరణ్, అందోల్ మాజీ ఎమ్మెల్యే

డంపింగ్ యార్డు ఎదుట ధర్నా చేస్తున్న ఫసల్‌వాది గ్రామస్తులు

డంపింగ్ యార్డును తరలించాలి

సంగారెడ్డి, ఆగస్టు 27: డంపింగ్ యార్డు నుంచి వస్తున్న దుర్వాసన, ఈగలు, దోమలతో ఇబ్బందులు పడుతున్నామని, ఇక్కడి నుంచి డంపింగ్ యార్డును తరలించాలని మండలంలోని ఫసల్‌వాది గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఫసల్‌వాది పరిధిలో 4.05 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన డంప్‌యార్డు నిర్మాణాన్ని వెంటనే తొలిగించాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా వార్డు మాజీ సభ్యులు మాట్లాడుతూ గ్రేడ్-1 మున్సిపాలిటీకి డంపింగ్ యార్డు లేకపోతే తమ గ్రామంలో ఏర్పాటు చేసి మా ప్రాణాలు తీస్తారా అంటూ ప్రశ్నించారు. డంపింగ్ యార్డుతో పాణాలు పోయే ప్రమాదం ఉన్నదని, వెంటనే ఇక్కడి నుంచి డంపింగ్ యార్డును మరో చోటుకి తరలించాలని డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డును తొలిగించాలని 2021లో అప్పటి సర్పంచ్ నిర్మలాదేవి అధ్యక్షతన తీర్మానం చేశామన్నారు. సాగు చేస్తున్న భూములను లాక్కొని రైతులకు పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. ధర్నాలో మాజీ వార్డు సభ్యులు మురళి, ప్రవీణ్‌కుమార్, గ్రామస్తులు చింతల సాయన్న, కరుణాకర్‌రెడ్డి, మహేందర్‌గౌడ్, సత్యాగౌడ్, గొడుగు గోపాల్, రాములు, గొల్ల మల్లేశం, శ్రీశైలం పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

కోహీర్, ఆగస్టు 27: జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, హోంగార్డు వెంకట్రాములు కలిసి రంజోల్ పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో విధులకు ఆటంకం కలిగించిన తలారి నరేశ్‌పై కేసు నమోదు చేశామని పెట్రోలింగ్ విభాగం సబ్ డివిజన్ ఇన్‌చార్జి, టౌన్ ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం.. ఈ నెల 23న రాత్రి రంజోల్ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో నరేశ్‌తోపాటు మరో ఇద్దరు మద్యం తాగుతుండగా పెట్రోలింగ్ వాహనాన్ని చూసి ఇద్దరు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారు. నరేశ్ మాత్రం వాహనం దగ్గరకు వచ్చి హెడ్ కానిస్టేబుల్ భాస్కర్, హోంగార్డ్ వెంకట్రాములుతో గొడవ పెట్టుకొని అనరాని మాటలు అన్నాడు. తర్వాత స్టేషన్‌కు వచ్చి భీమ్‌సేన్‌ను కూడా బూతు మాటలతో తిట్టి బెదిరించాడు. దీంతో హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మంగళవారం తలారి నరేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

గంజాయి పట్టివేత

మునిపల్లి, ఆగస్టు 27: గుట్టుచప్పుడు కాకుండా ఆంధ్రప్రదేశ్ నుంచి మహారాష్ట్రకు తరలిస్తున్న 78 కిలోల ఎండు గంజాయిని సోమవారం సాయంత్రం మునిపల్లి మండలంలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ డివిజన్ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ సూపరిడెంట్ శ్రీనివాస్ రావు తెలిపారు. అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ రావు కథనం ప్రకారం.. కంకోల్ శివారులోని ముంబాయి జాతీయ రహదారిపై గల డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద సీఐ గాంధీనాయక్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. హైదరాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళ్తున్న ఓ కారును అనుమానం వచ్చి తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది. ఆంధ్రప్రదేశ్ తుని నుంచి మహారాష్ట్రలోని నాసిక్‌కు గంజాయి తరలిస్తున్న ఆష్రాఫ్‌ను అదుపులోకి తీసుకున్నారు. గంజాయి పట్టుబడిన వివరాలు వెల్లడించడంలో సంబంధిత ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరించారు. సోమవారం సాయంత్రం గంజాయిని స్వాధీనం చేసుకుంటే సమాచారం కోసం అధికారులకు ఫోన్లు చేసినా స్పందించకపోవడం గమనార్హం.

ఇండ్ల స్థలాలివ్వాలి

కోహీర్, ఆగస్టు 27: జహీరాబాద్ పట్టణంలోని పేదలకు వెంటనే ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి నర్సింహులు డిమాండ్ చేశారు. మంగళవారం జహీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో, తహసీల్, మున్సిపల్ కార్యాలయాల్లో సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నం.71లోని ప్రభుత్వ భూమిలో ఇండ్ల స్థలాలను కేటాయించాలని కోరారు. అక్కడ భూమిని కబ్జా చేసి అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్నారని అధికారుల దృష్టికి తెచ్చారు. వాల్టా చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

నిమజ్జన ఏర్పాట్లపై పరిశీలన

వివరాలు తెలుసుకుంటున్న డీసీపీ వినిత్, పక్కన కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, ఆగస్టు 27: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే నిమజ్జన ఏర్పాట్లను సైబరాబాద్ పోలీసులు పరిశీలించారు. మంగళవారం ఆర్సీపురం డివిజన్‌లోని ఓల్డ్ ఆర్సీపురంలో ఉన్న రాయ సముద్రం చెరువు కట్ట కోనేరుని డీసీపీ వినిత్ పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే మార్గాలపై ఏసీపీ నర్సింహారావుని అడిగి తెలుసుకున్నారు. కోనేరు వద్ద ఏర్పాట్లు చేయాలని ఏసీపీ, కార్పొరేటర్ పుష్పానగేశ్‌కు సూచించారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేశ్ నిమజ్జనాల వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని డీసీపీ వినిత్ ఏసీపీ నర్సింహారావు, ఇన్‌స్పెక్టర్ జగన్నాథ్, ఎస్సైలకు సూచించారు. ఎస్సై శశికాంత్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మహిళా సంక్షేమానికి కృషి

మనూరు: కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మనూరు, ఆగస్టు 27: మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మనూరు ఎంపీపీ సమావేశ మందిరంలో పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక చక్రవర్తి, తహసీల్దార్ వెంకటస్వామి, నాయకులు డిగంబర్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, సిధారెడ్డి, అశోక్‌రావు, రాజు, జూనియర్ అసిస్టెంట్ ఖాజామియా పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌లో..

నారాయణఖేడ్, ఆగస్టు 27: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నారాయణఖేడ్ మండలానికి చెందిన వంద మంది లబ్ధిరులకు ఎమ్మెల్యే పట్లోళ సంజీవ్ రెడ్డి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో అశోక చక్రవర్తి, తహసీల్దార్ భాస్కర్, నాయకులు పాల్గొన్నారు.

క్వారీలపై రాళ్ల కత్వ గ్రామస్తుల పోరాటం

గ్రామస్తులతో మాట్లాడుతున్న రిటైర్డ్ ఐజీ జీజే మురళి

జిన్నారం, ఆగస్టు 27: రాళ్లకత్వ గ్రామ పరిధిలో ఏర్పాటు చేస్తున్న క్రషర్, క్వారీపై గ్రామస్తులు న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు. సర్వే నంబర్ 286లోని అసైన్డ్ భూమిలో క్రషర్, క్వారీ ఏర్పాటుకు అధికారులు అనుమతులు ఇవ్వడం చట్ట విరుద్ధమన్నారు. గ్రామస్తుల న్యాయపోరాటానికి రిటైర్డ్ ఐజీ జీజే మురళి మద్దతుగా నిలిచారు. మంగళవారం రాళ్లకత్వ, దాదిగూడెం, శివనగర్, సోలక్‌పల్లి గ్రామస్తులతో 286 సర్వేనంబర్‌లో సమావేశమయ్యారు. అసైన్డ్ భూముల్లో క్రషర్, క్వారీ ఏర్పాటు చట్ట విరుద్ధమని, అసైన్డ్ భూమిని పట్టాగా చూపించి అధికారులు ఎన్‌ఓసీ ఇచ్చారన్నారు. ఆర్‌టీఐ కింద అన్ని శాఖల నుంచి సమాచారం తీసుకున్నామని, చట్ట ప్రకారం బాధిత ప్రజలతో కలిసి కోర్టుకు వెళ్తున్నామన్నారు. క్వారీ, క్రషర్ విషయంలో అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, బెదిరిస్తున్నారని, అన్ని వివరాలను సేకరించామన్నారు. క్రషర్, క్వారీ ఏర్పాటును చట్ట ప్రకారమే అడ్డుకుంటామని తెలిపారు. తప్పుడు రికార్డులు, తప్పుడు సమాచారం ఇస్తున్న అధికారులను వదిలేది లేదని హెచ్చరించారు.

'సెట్విన్'తో ఉపాధి

కోహీర్, ఆగస్టు 27: సెట్విన్ కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్‌రావుతో కలిసి మోతిగల్లీలోని శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహీరాబాద్‌తోపాటు తాండూర్, వికారాబాద్, సంగారెడ్డి, జడ్చర్ల పట్టణాల్లో సెట్విన్ కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తామన్నారు. బ్యూటీషన్, కటింగ్, టైలరింగ్, ఏయిర్‌లైన్ టికెటింగ్, సెల్‌ఫోన్ రిపేర్, కంప్యూటర్ హార్డ్ వేర్, ప్రింటింగ్ ప్రెస్, తదితర రంగాల్లో శిక్షణ నిచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

చౌటకూర్, ఆగస్టు 27: మండలంలోని బొమ్మారెడ్డిగూడెంలో హనుమాన్ ఆలయ నిర్మాణానికి ట్రేడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మఠం భిక్షపతి రూ.51 వేలు విరాళం అందజేశారు. గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్ ఆధ్వర్యంలో పలువురు గ్రామస్తులు మంగళవారం సంగారెడ్డిలో భిక్షపతి నివాసానికి వెళ్లి విరాళం అందజేయాలని కోరారు. స్పందించిన ఆయన రూ.51 వేలు విరాళాన్ని అందజేశారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు బుచ్చయ్య, రాజు, నర్సింలు, కుమ్మరి రాజు, రవీందర్, రాములు ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

సంపూర్ణ పంట రుణమాఫీ చేయాలి

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

సంగారెడ్డి, ఆగస్టు 27: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో మాట్లాడారు. పంట రుణమాఫీపై ఈ నెల 29న తహసీల్ కార్యాలయాల ఎదుట ధర్నా చేస్తున్నామని, అందుకు సంబంధించి కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఏకకాలంలో రూ.2లక్షల పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పి, ఆచరణలో కొర్రీలు పెట్టి పూర్తి స్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా 2.50లక్షల మంది రైతులుంటే, ఇప్పటివరకు మూడు విడతల్లో 97,873 మంది రైతులకు మాత్రమే రూ.846.31 కోట్లు మాఫీ అయ్యాయన్నారు. ఇంకా వేలాది మంది రైతులు రుణమాఫీ కాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సాంకేతిక కారణాలు చూపుతూ రుణమాఫీని అడ్డుకోవడం సరైనదికాదన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు రాజయ్య, మాణిక్యం, సాయిలు, నాయకులు అశోక్, విఠల్ పాల్గొన్నారు.

క్రీడల్లో పాల్గొనాలి

సంగారెడ్డి, ఆగస్టు 27: ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు జావీద్ అలీ మంగళవారం ప్రకటనలో తెలిపారు. దీంట్లో భాగంగా నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. క్రీడా పోటీలు స్థానిక అంబేద్కర్ మైదానంలో ఈనెల 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు ఉంటాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో టీఎన్జీవోస్, టీజీవో, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘాల వారు పాల్గొనాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

సంగారెడ్డి, ఆగస్టు 27: ఆపదలో ఉన్నవారి ప్రాణాలను రక్తదానం చేసి నిలబెట్టవచ్చని, విద్యార్థుల్లో సేవాభావం ఉండాలని ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అఖిల భారత విద్యార్థి సమాఖ్య 89వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ దవాఖానలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహబూబ్‌ఖాన్ పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి దత్తు రెడ్డి, బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జి రాజు, నాయకులు ఇసాక్, ముజాహిద్ పాల్గొన్నారు.

బస్సుల కోసం విద్యార్థుల రాస్తారోకో

కోహీర్, ఆగస్టు 27: తమ గ్రామంలో ఆర్టీసీ బస్సులను ఆపడం లేదని ఆగ్రహం చెందిన విద్యార్థులు మంగళవారం కొత్తూర్(బి) గ్రామ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేశారు. సకాలంలో బస్సులు ఆపకపోవడంతో పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు 200 మంది విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులను ఆపుతామని, వాటి సంఖ్యను పెంచుతామని రోడ్డుపై అధికారులు విద్యార్థులకు నచ్చజెప్పడంతో రాస్తారోకోను విరమించారు.

అర్థమయ్యేలా బోధించాలి

మునిపల్లి, ఆగస్టు 27: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులు అర్థమయ్యేలా బోధించాలని మునిపల్లి ఎంఈవో దశరథ్ ఆదేశించారు. మంగళవారం మునిపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించడం లేదని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సమయపాలన పాటించాని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు ప్రారంభం

కోహీర్, ఆగస్టు 27: జహీరాబాద్ పట్టణంలోని మెథడిస్ట్ చర్చి ఆవరణలోని ఎంఆర్‌హెచ్ఎస్ పాఠశాల మైదానంలో ఎస్‌జీఎఫ్ టోర్నీని ప్రారంభించారు. జహీరాబాద్ డివిజన్‌లోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఈవో బస్వరాజ్, పీఆర్టీయూ అధ్యక్షుడు డాక్టర్ తులసీరామ్ రాథోడ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, న్యాల్‌కల్ అధ్యక్షుడు స్వామిదాస్, హీరాలాల్ చౌహాన్, విజయ్ రామిరెడ్డి, హన్మంత్‌పవార్ ఉన్నారు.

కాన్ఫరెన్స్‌లో పెట్టి కాజేశారు

న్యాల్‌కల్, ఆగస్టు 27: సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని ఇద్దరు మండలవాసులు మోసపోయారు. బాధితులు మంగళవారం హద్నూర్ పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం.. ఎల్ఐసీ పాలసీ పూర్తయినందున డబ్బులు అకౌంట్‌లో వేస్తామని మండలంలోని బసంతపూర్ గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డికి ఫోన్ వచ్చింది. బ్యాంకు ఖాతా నంబర్ చెప్పాలని కోరగా వెంటనే ఇచ్చాడు. అందులో డబ్బు లేదని, కనీసం రూ.3 వేలు ఉండాలని సైబర్ నేరగాడు చెప్పాడు. డబ్బులు వేస్తామని, తెలిసిన వారి నంబర్ ఇవ్వాలని కోరడంతో మరో ఇద్దరి ఫోన్ నంబర్లు ఇచ్చాడు. అందులో ఒకరికి ఫోన్ సైబర్ నేరగాడు చేశాడు. అతడి ఖాతాలోనూ డబ్బులు లేకపోవడంతో అతడు మరో వ్యక్తి సుదర్శన్‌రెడ్డికి కాన్ఫరెన్స్ కలిపాడు. అతడిని మాటల్లో పెట్టి ఖాతా నంబర్ తెలుసుకొని డబ్బులు పంపినట్లు మెసేజ్ పెట్టాడు. దానికి ఓకే చేయాలని చెప్పడంతో ఓకే కొట్టాడు. వెంటనే ఖాతాలో ఉన్న రూ.99 వేలు మాయమయ్యాయి. ఇదంతా ఫోన్లో మాట్లాడుతుండగానే జరిగిపోయింది.

పాత నాణేలకు రూ.12 లక్షలు అని..

మండలంలోని శంశోల్లాపూర్‌కు చెందిన రామకృష్ణారావు బీదర్‌లో మెడికల్‌లో పనిచేస్తున్నాడు. అతడికి సైబర్ నేరగాడు ఫోన్‌లో పాత నాణేలు ఇస్తే రూ.12 లక్షలు ఇస్తామని ఆశ చూపాడు. దానికి అతను తన వద్ద ఉన్న పాత నాణేలను ఫొటో తీసి పంపాడు. రూ.12 లక్షలు వేయాలంటే కొంత జమ చేయాలని సైబర్ నేరగాడు చెప్పడంతో రూ.2, 6, 20, 30, 40 వేలు, ఇలా విడతల వారీగా రూ.99 వేలు వేశాడు. ఇంకా డబ్బులు చెల్లించాలని బాధితుడిని కోరగా తన వద్ద డబ్బులు లేవని చెప్పడంతో వెంటనే ఫోన్ కట్ అయిపోయింది. ఎంతకూ ఫోన్ కలవకపోవడంతో మోసపోయానని తెలుసుకొని హద్నూర్ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు బ్యాంకు ఖాతా వివరాలను జిల్లా సైబర్ క్రైమ్ అధికారులకు పంపి చర్యలు తీసుకుంటామని హద్నూర్ పోలీసులు తెలిపారు. ఫోన్లలో కనిపించే ప్రతి లింక్‌ను ఓపెన్ చేయొద్దని, ఎవరైనా సబర్ నేరాలకు గురైతే వెంటనే 1930కు సమాచారం అందించాలని ఎస్ఐ రామానాయుడు పేర్కొన్నారు.

చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఎక్కడ?

మాట్లాడుతున్న మాణిక్

సంగారెడ్డి, ఆగస్టు 27: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ దళిత, గిరిజనులకు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని ప్రకటించి తొమ్మది నెలలు గడిచినా ప్రభుత్వం ఊసెత్తడంలేదని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. 'అంబేద్కర్ అభయహస్తం' విధివిధానాలు రూపొందించాలని, సంక్షేమ హాస్టల్స్, గురుకుల విద్యార్థుల మెస్ చార్జీల పెంపునకు వచ్చేనెల 2న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు చేస్తామని తెలిపారు. కళాశాల హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు రూ.2,500లకు పెంచాలన్నారు. కాస్మోటిక్ చార్జీలు పెంచడంతోపాటు విద్యార్థుల ప్యాకెట్ మనీ రూ.వెయ్యికి పెంచుతూ జీవో విడుదల చేయాలన్నారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అశోక్, సభ్యులు చంద్రశేఖర్, దత్తు, నాయకులు సోల్మాన్ రాజు, అన్నేశ్ పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం

పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ విజయలక్ష్మి

సంగారెడ్డి, ఆగస్టు 27: జిల్లా కేంద్రం సంగారెడ్డిలో రోడ్ల రూపురేఖలు మార్చేందుకు అధికారయంత్రాంగం కాలుష్య నివారణ నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రారంభించారు. మంగళవారం పట్టణంలోని 28వ వార్డు చైతన్యపురి కాలనీలో రూ.40లక్షలతో బీటీ రోడ్డు పనులకు వార్డు కౌన్సిలర్ ఉమామహేశ్వరీతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చైర్‌పర్సన్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సంబంధిత అధికారులు పనులను త్వరగా పూర్తి అయ్యేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కూన వనిత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్ మ్యాథ్యూ, మాజీ కౌన్సిలర్ ప్రదీప్‌యాద